1st Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 334 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 03 డిసెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 334 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 03 December 2025 PAGES : 8 PRICE : 3/-


## 'ఇండియా ఆందోళనలు మాకు తెలుసు'.. పుతిన్ పర్యటనకు ముందు రష్యా కీలక వ్యాఖ్యలు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 02)

భారత్-రష్యా సంబంధాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ కీలక ప్రకటన చేశారు. వాణిజ్య లోటు విషయంలో భారత ఆందోళనలు తమకు తెలుసని తెలిపారు. అందుకే దాన్ని బ్యాలెన్స్ చేసేందుకు దిగుమతులను గణనీయంగా పెంచుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఉగ్రవాదంపై కలిపి పోరాడేందుకు సిద్ధమని తెలిపారు. ద్వైపాక్షిక వాణిజ్యంపై ఇతర దేశాల ఒత్తిడి లేని వ్యాపార విధానాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో పుతిన్ భారత పర్యటనకు రానున్న విషయం తెలిసిందే. ఈ తరుణంలో రష్యా నుంచి ఇలాంటి ప్రకటన వెలువడడం గమనార్హం.అమెరికా ఆంక్షలు విధించినప్పటికీ.. భారత్‌కు చమురు సరఫరా తగ్గకుండా చూసేందుకు రష్యా ప్రయత్నిస్తోందని పెస్కోవ్ తెలిపారు. భౌగోళిక రాజకీయాలకు అతీతంగా పనిచేసే ఒక వాణిజ్య వ్యవస్థను అభివృద్ధి చేయాలని రష్యా కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఇరుదేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సహకరాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు. ఉక్రెయిన్ సంక్షోభంపై అమెరికా మధ్యవర్తిత్వం 'చాలా ప్రభావవంతంగా' ఉందని.. వారి ప్రయత్నాలు ఫలిస్తాయని ఆశిస్తున్నామన్నారు.

పుతిన్ రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు రానున్నారు. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు ఈ నెల 4, 5 తేదీల్లో ఆయన పర్యటించనున్నారు. ఇరు దేశాల 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో వాణిజ్యం, రక్షణ తదితర అంశాలపై చర్చించనున్నారు. ఈ సందర్భంగా కొన్ని కీలక ఒప్పందాలూ కుదిరే అవకాశం ఉంది. భారత్‌పై అమెరికా సుంకాలు విధించిన నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## అమెరికా, కెనడా పర్యటనకు వెళుతున్న మంత్రి నారా లోకేశ్

మంత్రి నారా లోకేశ్ విదేశీ పర్యటన

డిసెంబర్ 11, 12 తేదీల్లో అమెరికా, కెనడాలో టూర్

లోకేశ్ వెంట ఇద్దరు ఉన్నతాధికారులు

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 02)

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. డిసెంబర్ 11, 12 తేదీల్లో ఆయన అమెరికా, కెనడా దేశాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఆయన వెంట ఇద్దరు ఉన్నతాధికారులు కార్తికేయ మిశ్రా, అభిషిక్త్ కిశోర్ కూడా పాల్గొననున్నారు. వీరిద్దరి పర్యటనకు అనుమతిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.గతంలో మంత్రిగా నారా లోకేశ్ చేపట్టిన విదేశీ పర్యటనలు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో విజయవంతం అయ్యాయి. -మిగతా 2లో

## పీఎం కుసుమ్.. రూఫ్‌టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 02)



విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో విద్యుదుత్పత్తి, పంపిణీలో వ్యయం తగ్గింపు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ట్రాన్స్‌మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. "విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకుఎంవోయూలు కుదుర్చుకోవాలి. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంవోయూలు చేసుకోవాలి. రాష్ట్రంలో పీఎం కుసుమ్ సహా రూఫ్‌టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి. ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లో కార్యాచరణ ప్రారంభించేలా చూడాలి. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగించాలి. థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు వినియోగించాలి. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు వస్తాయి. -మిగతా 2లో

## పార్టీ బలోపేతమే లక్ష్యం.. టీడీపీ ఎంపీపీలకు శిక్షణ పూర్తి



మంగళగిరిలో టీడీపీ ఎంపీపీల రెండ్రోజుల శిక్షణ విజయవంతం

సూపర్ సిక్స్, సోషల్ మీడియా వినియోగంపై నేతలకు అవగాహన

సోమిరెడ్డి, కూన రవికుమార్ తదితర సీనియర్ నేతల శిక్షణ

వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టడంపై ప్రత్యేక సెషన్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 02)

తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఎంపీపీల శిక్షణా తరగతులు మంగళవారం విజయవంతంగా ముగిశాయి. -మిగతా 2లో

## వైకాపా హయాంలో ఒక్క తట్ట మట్టి వేశారా?: నిమ్మల



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 02)

వైకాపా ప్రభుత్వంలో ఒక్క తట్ట మట్టి కూడా వేసిన పాపాన పోలేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. రాయలసీమ జీవనాడి హంద్రీనీవాకు ఐదేళ్ల జగన్ పాలనలో చేసిందేమీ లేదని అన్నారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలి ఏడాదిలోనే హంద్రీనీవాకు రూ.3,869 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. " ఐదేళ్లలో మీరు చేయలేని -మిగతా 2లో

## 'సేవా తీర్థ్'... ప్రధానమంత్రి కార్యాలయం పేరు మారింది!

ప్రధాని కార్యాలయ నూతన కాంప్లెక్స్‌కు 'సేవా తీర్థ్'గా నామకరణం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 02)

దేశంలో వలసవాద గుర్తులను చెరిపేసే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో రాజ్‌భవన్ల పేర్లను 'లోక్ భవన్'లుగా మార్చిన కేంద్రం, తాజాగా ప్రధానమంత్రి కార్యాలయ (పీఎంవో) నూతన కాంప్లెక్స్‌కు కూడా కొత్త పేరును ఖరారు చేసింది. సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న ఈ భవన సముదాయానికి 'సేవా తీర్థ్' అని నామకరణం చేయనున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ అనుసరించే 'ప్రజలే ప్రథమం' అనే విధానానికి, నిస్వార్థ సేవకు ప్రతీకగా ఈ పేరును ఎంపిక చేశారు. నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్న ఈ కాంప్లెక్స్‌లో పీఎంవోతో పాటు కేబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయం ఉంటాయి. ప్రపంచ నేతలతో ఉన్నత స్థాయి సమావేశాల కోసం 'ఇండియా హౌస్' కూడా దీనిలో భాగంగా ఉంటుంది.గత కొద్ది రోజులుగా ఉత్తరాఖండ్, కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లోని రాజ్‌భవన్ల పేర్లను 'లోక్ భవన్'గా మార్చిన విషయం తెలిసిందే. ఈ పరంపరలోనే పీఎంవోకు కూడా కొత్త పేరు పెట్టారు. గతంలో ప్రధాని మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, -మిగతా 2లో

## కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్‌తో లోకేశ్, అనిత భేటీ

మొంథా తుపానుతో ఏపీలో తీవ్ర పంట నష్టం జరిగిందని వెల్లడి



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 02)

మొంథా తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ, ఉద్యాన రంగాలకు అపార నష్టం వాటిల్లిందని రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో వారు సమావేశమై, రాష్ట్రంలో తుపాను -మిగతా 2లో

## సునీల్ కుమార్‌ను సర్వీసు నుంచి తొలగించండి: ఉప సభాపతి రఘురామ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 02)

అఖిల భారత సర్వీస్ ప్రవర్తన నియమాలను ఉల్లంఘిస్తూ.. రాజకీయ సమావేశాల్లో బహిరంగంగా పాల్గొంటూ కుల ఆధారిత రాజకీయ సమీకరణలకు పిలుపునిచ్చిన ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై తీవ్రమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సర్వీసు నుంచి తొలగించాలని ఉప సభాపతి రఘురామ కృష్ణరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర డీఓపీటీ శాఖ కార్యదర్శికి సోమవారం -మిగతా 2లో

## పీఎంవో.. ఇక సేవాతీర్థ్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 02)

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి కార్యాలయాన్ని ఇకనుంచి సేవాతీర్థ్‌గా పిలవనున్నారు. దశాబ్దాలుగా సౌత్‌బ్లాక్‌లోని పీఎంవో నుంచి ప్రధానులు విధులు నిర్వర్తిస్తుండగా.. ఆ కార్యాలయం కొత్త భవనంలోకి మారనుంది. ఈ నేపథ్యంలోనే పేరు మార్పుపై ప్రకటన వచ్చింది.రాజ్‌భవన్ పేరుతో కొనసాగుతోన్న గవర్నర్ల అధికారిక నివాసాలను ఇకపై 'లోక్‌భవన్'గా



మార్చాలని కేంద్రం ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఒడిశా, త్రిపుర, పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల గవర్నర్లు తమ బంగ్లాలను లోక్‌భవన్‌గా మార్చారు. మిగతా రాష్ట్రాలు కూడా పేరు మార్చాలని కేంద్రం నుంచి సూచనలు వచ్చాయి. వలసవాదానికి చిహ్నాలుగా ఉన్న పేర్లను తొలగించి ప్రజాస్వామ్య పంథాలో పేర్లను పెడుతున్నట్టు సమాచారం. సెంట్రల్ విస్టా అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా కీలకమైన ప్రభుత్వ కార్యాలయాలను -మిగతా 2లో

## ఏపీలో జనవరి నుంచి రూ.25 లక్షల వైద్య బీమా



ఏపీ పేదలకు శుభవార్త..

జనవరి నుంచి రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం

ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారన్న మంత్రి అచ్చెన్నాయుడు

2

# అమెరికా, కెనడా పర్యటనకు వెళుతున్న మంత్రి నారా లోకేశ్

అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో జరిపిన పర్యటనల ద్వారా మంచి స్పందన లభించింది. ఇటీవల విశాఖపట్నంలో సీఐఐ భాగస్వామ్యంతో నిర్వహించిన సదస్సు విజయవంతం కావడం దీనికి నిదర్శనంగా నిలుస్తోంది.

ఈ నేపథ్యంలో తాజా పర్యటనపై కూడా పరిశ్రమ వర్గాల్లో సానుకూల అంచనాలు నెలకొన్నాయి. ఈ రెండు రోజుల పర్యటన ద్వారా రాష్ట్రానికి సరికొత్త పెట్టుబడులు వస్తాయని, పారిశ్రామిక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

### పీఎం కుసుమ్.. రూఫ్‌టాప్

## ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి

రాష్ట్రంలో 5వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి"అని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. సమీక్షలో విద్యుత్ వ్యవస్థపై గత ప్రభుత్వ విధానాలు ప్రస్తావనకు వచ్చాయి. అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని గత పాలకులు అస్తవ్యస్థం చేశారని సీఎం చంద్రబాబు విమర్శించారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైకాపా ప్రభుత్వం ప్రజలపై మోపిందన్నారు. విద్యుత్ వినియోగించకుండానే ప్రజాధనాన్ని కంపెనీలకు చెల్లించిందని చెప్పారు.

## పీఎంవో.. ఇక సేవాతీర్థ్

న్యూ ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్‌లోకి మార్చనున్నారు. వాయుభవన్‌కు పక్కన ఉన్న ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్-1లో ఒక భవనాన్ని సేవాతీర్థ్-1గా పిలవనున్నారు. దానిలో పీఎంవో కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారు. మిగిలిన రెండు భవనాలు సేవాతీర్థ్-2, సేవాతీర్థ్-3 నుంచి క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా సలహాదారు కార్యాలయం పనిచేయనున్నాయి. ఇప్పటికే ఎన్‌క్లేవ్‌లో కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి.

## ఏపీలో జనవరి నుంచి రూ.25 లక్షల వైద్య బీమా

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 02)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక శుభవార్తను అందించింది. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ జనవరి నుండి రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించనున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఒక కీలక నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు.శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో

### మొదటి పేజీ తరువాయి

సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, తమ ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. కేవలం తన నియోజకవర్గంలోనే ఇప్పటివరకు సీఎం సహాయనిధి ద్వారా రూ. 2.10 కోట్ల విలువైన సాయాన్ని అందించినట్లు వివరించారు. రాబోయే రోజుల్లో వైద్యం కోసం పేదలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే రూ. 25 లక్షల వరకు వైద్య సహాయం అందించే పథకాన్ని సీఎం చంద్రబాబు తీసుకురానున్నట్లు ఆయన ప్రకటించారు.

## వైకాపా హయాంలో ఒక్క తట్ట మట్టి వేశారా?: నిమ్మల

పనిని ఒక్క ఏడాదిలో మేం చేశాం. మండు వేసవిలోనూ రాయలసీమలో జలాశయాలు జలకళతో ఉట్టిపడుతున్నాయి. రాయలసీమ బిడ్డలు పూజలు చేసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు" అని అన్నారు.

## సునీల్ కుమార్‌ను సర్వీసు నుంచి తొలగించండి: ఉప సభాపతి రఘురామ

ఆయన లేఖ రాశారు. సునీల్ కుమార్ ఒక రాజకీయ సమావేశంలో పాల్గొన్నారని, అందులో 'రాజకీయ లబ్ధి కోసం దళితులు, కాపులు ఏకమవ్వాలి.. కాపు నాయకుడిని ముఖ్యమంత్రిగా, దళిత నాయకుడిని ఉప ముఖ్యమంత్రిని చేయాలి' అని వ్యాఖ్యలు చేశారని రఘురామ తన లేఖలో పేర్కొన్నారు. అధికారి సస్పెన్షన్‌లో ఉన్నప్పటికీ ప్రవర్తనా నియమావళికి లోబడే వ్యవహరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

హిందూ వ్యతిరేక ప్రచారం సాగిస్తున్నారు

'సునీల్ కుమార్ అంబేడ్కర్స్ ఇండియా మిషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా హిందూ వ్యతిరేక ప్రచారానికీ ఒడిగడుతున్నారు.. బలహీన వర్గాల మధ్య వైరాన్ని, వేర్పాటువాద భావజాలాన్ని ప్రచారం చేస్తున్నారు. ఆయన తీరుపై గతంలో నేను ఎంపీగా ఉన్నపుడు కేంద్రానికి లేఖ రాస్తే.. విచారణ జరిపించాలని నాడు రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వానికి పంపింది. కానీ, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలూ తీసుకోలేదు' అని పేర్కొన్నారు. పరిస్థితి తీవ్రత, సున్నితత్వంతోపాటు.. నేను సమర్పించిన ఆధారాలను పరిశీలించండి.. వాటి ఆధారంగా సునీల్ కుమార్‌పై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి, అవసరమైతే సర్వీసు నుంచి తొలగించాలి' అని ఉప సభాపతి కోరారు.

## కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్‌తో లోకేశ్, అనిత భేటీ

సృష్టించిన నష్టంపై వివరాలు అందజేశారు.గత నెల 28, 29 తేదీల్లో సంభవించిన మొంథా తుపాను వల్ల రాష్ట్రంలోని 24 జిల్లాల్లో 443 మండలాల పరిధిలోని 3,109 గ్రామాలు ప్రభావితమయ్యాయని మంత్రులు వివరించారు. ఈ ప్రకృతి విపత్తు కారణంగా సుమారు 9.53 లక్షల మంది ప్రజలు నష్టపోయారని తెలిపారు. భారీ వర్షాలు, వరదల వల్ల పంట పొలాలు నీట మునిగి రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారని పేర్కొన్నారు.మంత్రులు అందించిన వివరాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.61 లక్షల హెక్టార్లలో వరి, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ వంటి వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లింది. దీనివల్ల 3.27 లక్షల మంది రైతులు ప్రభావితమయ్యారు. వ్యవసాయంతో పాటు, 6,250 హెక్టార్లలో అరటి, బొప్పాయి, కొబ్బరి, మిరప వంటి ఉద్యాన పంటలు కూడా ధ్వంసమయ్యాయని కేంద్ర మంత్రికి తెలిపారు. పంట నష్టంతో పాటు చెరువులు, కాలువలు, నర్సరీలు, షేడ్‌నెట్‌లు వంటి మౌలిక సదుపాయాలు కూడా దెబ్బతిన్నాయని వివరించారు.

తుపాను సమయంలో రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో స్పందించిందని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయక శిబిరాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టిందని మంత్రి లోకేశ్ తెలిపారు. %ఐఈష్ట్రఓ, శ్రీఈష్ట్రఓ% బృందాలను మోహరించి ప్రాణ నష్టాన్ని నివారించగలిగామని కేంద్ర మంత్రికి వివరించారు.

## 'సేవా తీర్థ్'... ప్రధానమంత్రి కార్యాలయం పేరు మారింది!

ప్రధాని నివాసం ఉండే రేస్ కోర్స్ రోడ్డును 'లోక్ కల్యాణ్ మార్గ్'గా, చారిత్రక రాజ్‌పథ్‌ను 'కర్తవ్య పథ్'గా, సెంట్రల్ సెక్రటేరియట్‌ను 'కర్తవ్య భవన్'గా మార్చింది.'రాజ్' (పాలన) స్థానంలో 'సేవ', 'కర్తవ్యం', 'లోక్' (ప్రజలు) వంటి భావనలకు ప్రాధాన్యమిస్తూ పాలనా కేంద్రాలకు కొత్త పేర్లు పెడుతున్నారు. అధికారం కాకుండా బాధ్యత, సేవకే ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్న సందేశాన్ని ఈ మార్పుల ద్వారా స్పష్టం చేస్తున్నారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యం.. టీడీపీ ఎంపీపీలకు శిక్షణ పూర్తి

ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరిగింది. శిక్షణలో భాగంగా రెండో రోజు పలు కీలక అంశాలపై పార్టీ సీనియర్ నేతలు ఎంపీపీలకు దిశానిర్దేశం చేశారు. టీడీపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'సూపర్ సిక్స్' పథకాల అమలు, కార్యకర్తలకు పార్టీ అందిస్తున్న బీమా, సాధికారత, సోషల్ మీడియా, టెక్నాలజీ, 'మై టీడీపీ' యాప్ వినియోగం వంటి అంశాలపై ఎమ్మెల్యేలు కూన రవికుమార్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాధవి రెడ్డి, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ తదితరులు అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెషన్‌లో వైసీపీ చేసే తప్పుడు ప్రచారాలను ఎలా తిప్పికొట్టాలనే అంశంపై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జోత్స్న మండల స్థాయి నాయకులకు వివరించారు.

ఈ శిక్షణా తరగతుల్లో మంత్రులు, మాజీ మంత్రులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, పలువురు సీనియర్ నేతలు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ.. క్యాడర్ నుంచి నాయకులుగా ఎదిగేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, వారి విశ్వసనీయతను పొందాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులు మరింత ఉత్సాహంతో పనిచేసి, పార్టీ సుదీర్ఘకాలం అధికారంలో ఉండేలా చూడటమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

# చెడునడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు

### నేర ప్రవృత్తిని వీడనాడి సద్బుద్ధి, సత్ప్రవర్తనతో మెలగాలని హితవు

### చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు, దౌర్జన్యాలు, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 2)**

జిల్లా ఇంచార్జ్ ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు, ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉన్న చెడు నడత (షీటర్స్) కలిగిన వ్యక్తులకు మంగళవారం సాయంత్రం డిఎస్పీ ఆఫీస్ వద్ద కౌన్సెలింగ్ నిర్వహించారు. ఒంగోలు డిఎస్పీ వారితో మాట్లాడుతూ చెడు నడత కలిగిన వ్యక్తులు (షీటర్స్) నేర ప్రవృత్తిని విడనాడి సద్బుద్ధితో జీవించాలని, సత్ప్రవర్తనతో మెలగాలని, శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించే విధంగా వ్యవహారించవద్దన్నారు. గత జీవితాన్ని వదలి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని, వివాదాలకు దూరంగా ఉండాలని, సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని సూచించారు. వారిలో పరివర్తన కలిగేలా కౌన్సిలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించి కౌన్సిలింగ్ నిర్వహించారు. బైండ్ ఓవర్ నిబంధనలు ఉల్లంఘించి గొడవలు, అల్లర్లు, ఇతర నేరాల్లో పాల్గొంటే కనీసం లక్ష రూపాయల వరకు ఆస్తులు జప్తి చేయబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంట ఎస్ఐలు సాంబశివయ్య, సుబ్రహ్మణ్యం, సిబ్బంది ఉన్నారు.







## మెగా పేరెంట్స్ మీటింగ్‌కు ఆహ్వానం

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 2)**

లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి ఈ నెల 5 వ తేదీ జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఆహ్వాన పత్రాలను తల్లిదండ్రులకు అందజేసి ఆహ్వానించారు. 5వ తేదీ జరిగే కార్యక్రమంలో విద్యార్థుల హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్, పరీక్షల బుక్ లెట్స్, ఆరోగ్య కార్డులు అందజేయుట, విద్యార్థుల విద్యాప్రగతి కోసం ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను వివరించడం, లైబ్రరీ పుస్తకాల ప్రదర్శన, ఎఫ్ఎల్ఎన్ మెటీరియల్ ప్రదర్శన, పేరెంట్స్ నుంచి సలహాలు,సూచనలు తీసుకోవడం జరుగుతుందని అందరూ పేరెంట్స్ హాజరు కావాలని హెచ్ఎం షేక్ మౌలాలి ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అలివేలు, కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

# జీడి మామిడిలో నూతన వంగడాలను అందుబాటులోకి తేవడం అభినందనీయం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 2)**

జీడి మామిడిలో నూతన వంగడాలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. జీడిమామిడి పరిశోధన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. జీడి మామిడి అంటుమొక్కల ఉత్పత్తి నర్సరీని ఆయన పరిశీలించారు. పరిశోధన కేంద్రాల్లో లాబరేటరీ పరికరాలు, పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. జీడి మామిడి నూతన వంగడాలపై జరుగుతున్న ప్రయోగాలను ఆయన పరిశీలించారు. జీడి విత్తనాలను పరిశీలించారు. ముంథా తుపాను సమయంలో భారీ వర్షాలకు కూలిన పరిశోధన కేంద్రం ప్రహరీ గోడను ఆయన పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది, కూలీలతోనూ ఆయన మాట్లాడారు. జీడి మామిడిలో ఉత్పత్తులు పెరిగేలా ప్రయోగాలను విస్తృతం చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. బాపట్ల పరిశోధన కేంద్రంలో ఉత్పత్తి చేసే అంటుమొక్కలను శ్రీకాకుళం విజయనగరం, విశాఖపట్నం, అటవీ శాఖ కార్పొరేషన్ కు పంపుతున్నామని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఒక్కొక్క మొక్క రూ.50లకు విక్రయిస్తున్నామని కలెక్టర్ కు వివరించారు. ఇక్కడ జరుగుతున్న ప్రయోగాల ఫలాలను రాష్ట్రవ్యాప్తంగా అందించాలన్నారు. ఆయన వెంట ఉద్యానవన సీనియర్ శాస్త్రవేత్త, పరిశోధన కేంద్రం అధికారి డాక్టర్ ఉమామహేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.







షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# రైతన్న మీకోసం వర్క్‌షాప్ ను విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ వి వినోద్‌కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిశంబర్ 2)

రైతన్న మీకోసం వర్క్ షాప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో ప్రైమరీ సెక్టార్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఈ నెల 3వ తేదీన ప్రతి రైతు సేవ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలోని రైతు సేవా కేంద్రంలో తహసిల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు, ఉద్యానవన అధికారులు అందరూ హాజరు కావాలని ఆయన అన్నారు. రైతు సేవా కేంద్ర పరిధిలో రైతుల తరఫున ఆదాయం పెరిగే విధంగా కార్యక్రమంలో చర్చించాలని ఆయన అన్నారు. రైతులను సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేసే విధంగా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఆర్ ఎస్ కె పరిధిలో యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆయన అన్నారు. రైతులను వ్యవసాయం నుండి ఉద్యానవన పంటల సాగుకు మార్చే విధంగా, తద్వారా జిడిపి రేటు పెరగడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ నెల 5న పిటీఎం కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఒక పండగ వాతావరణంలో నిర్వహించాలని ఆయన సూచించారు. కార్యక్రమాన్ని నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని, పాఠశాలలో ఎక్కడా కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన అన్నారు. జిల్లాలోని 1405 ప్రభుత్వ పాఠశాలలో మరియు 19 జూనియర్ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు ఇద్దరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఎంపీడీవోలకు సూచించారు. ప్రతి పాఠశాలలో డిసెంబర్ ఐదో తేదీ నాటికి పదవ తరగతి సిలబస్ పూర్తి చేయాలన్నారు. అక్కడ నుండి వంద రోజులు ప్రోగ్రాం ప్రారంభిస్తామని ఆయన అన్నారు. జిల్లా అధికారులు, మండల అధికారులు,పంచాయతీ అధికారులు అందరూ విడివిడిగా ఒక్కొక్క పాఠశాలలో హాజరు కావాలన్నారు. ప్రభుత్వ, రెసిడెన్షియల్, కేజీబీవీ, మోడల్ స్కూల్ మరియు కళాశాలలోని విద్యార్థుల తల్లిదండ్రులు అందరినీ ఆహ్వానించాలని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యం చేయడం, ఎన్ఎంసి సభ్యులను పాఠశాల కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేలా చేయడం తద్వారా విద్యార్థుల హాజరు శాతం పెరగడం మరియు ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థుల నుండి లెర్నింగ్ అవుట్ కం అత్యంత కీలకమైనదని ఆయన అన్నారు. పాఠశాల అధ్యాపకులు సమాజంలో మంచి పేరు కలిగి, సమాజం పట్ల అవగాహన, ఒక బాధ్యత కలిగిన వారని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు 100 రోజుల ప్రణాళిక తయారు చేసినట్లు ఆయన తెలిపారు. పిటీఎం కార్యక్రమంలో పాఠశాలలోని పుస్తకాలు, ఆట వస్తువులను ప్రదర్శనలో ఉంచాలని, అధికారులకు ఇచ్చిన సూచనలు, సలహాల మేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. జిల్లాలో వరి కోతలు డిసెంబర్ రెండో వారం నుండి మరింత వేగంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ప్రతి రైతు సేవ కేంద్రంలో తేమశాతం నిర్ణయించే పరికరాలు, వరి ధాన్యం నిల్వలకు గోదాములు, ఈ పంట వివరములు, పంట వేసిన రైతుల ఫోన్ నెంబర్లు, మొదలు వివరాలతో ఎక్సెల్ షీట్ వారీగా నమోదు చేయాలని ఆయన అన్నారు. గ్రామస్థాయిలో శాశ్వత గోదాముల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వరి ధాన్యము నిల్వకు గోనె సంచులను అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన గోనె సంచులను సంబంధించి జిల్లా పౌర సరఫరాల అధికారికి, గ్రామ వ్యవసాయ అధికారులు వివరాలు అందజేయాలని ఆయన అన్నారు. రైస్ మిల్లులలో వరి ధాన్యం నిల్వలకు స్థలం ఎంత ఉంది, రైస్ మిల్లులో తేమశాతం నిర్ణయించే పరికరాల వివరాలు, రైస్ మిల్లులను కస్టోడియన్ అధికారులు తనిఖీ చేసి వివరాల అందజేయాలని ఆయన అన్నారు. దిత్వా తుఫాను తీరం దాటినప్పటికి అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. పంచాయతీ సెక్టార్ మరియు పురపాలక సంఘ పరిపాలన కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు (తరువాయి 4లో...)

# రైతులకు లాభాలు తెచ్చిపెట్టే గిరాకీ పంటలేవో ప్రభుత్వం చెప్పాలి



- డబుల్ ఇంజన్ సర్కార్లో ఏ పంటకు గిట్టుబాటు ధరలు లేవు
- దేశీయ రైతాంగానికి నష్టం కలిగించేలా దిగుమతి సుంకాల తగ్గింపు
- లక్షల్లో నష్టాలు వస్తే వేలల్లో పరిహారమా
- దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టేలా
- జన్యు మార్పిడి మొక్కజొన్న, సోయాబీన్స్ దిగుమతి ఒప్పందం
- జామాయిల్, సుబాబుల్ కర్ర కొనుగోలులో పాత విధానాన్ని అమలు చేయాలి
- పంటలకు గిట్టుబాటు ధరల పై, రైతాంగ పరిస్థితుల పై కనీస సమీక్షలు కూడా చేయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- మీడియా సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకుల ధ్వజం

4

# అంతా నా ఇష్టం



సోమవారం ఒక్క రోజే 65 రిజిస్ట్రేషన్లు
60 శాతానికి పైగా బయటి వారే
లక్షల్లో ఆదాయం ?
ఇన్‌ఛార్జి సబ్‌రిజిస్ట్రార్ హెూదాలో రిజిస్ట్రేషన్లు షురూ..!
గత కొద్ది రోజులుగా సెలవులో సీనియర్ అసిస్టెంట్
రిజిస్టార్ సెలవు పెట్టడంతో ఒక్క సారిగా పెరిగిన రిజిస్ట్రేషన్లు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 2)



పొదిలి సబ్ రిజిస్టార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ అధికారి నరసింహారావు అంతా నా ఇష్టం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో విస్తృతంగా ఎసిబి దాడులు జరిగిన సమయం నుంచి ఆయన కొద్ది రోజులు సెలవుపై వెళ్ళారు. ఆ తర్వాత చాలా రోజుల తర్వాత ఆయన తిరిగి నాలుగైదు రోజుల క్రితం బాధ్యతలు చేపట్టారు. ఆయన బాధ్యతలు చేపట్టిన రెండు రోజులకే పొదిలి రిజిస్టార్ సోమవారం నుంచి సెలవు పెట్టారు. ఇక అంతే ఆయనకు అడ్డు తొలగిపోయింది. ఇక రిజిస్టార్ సెలవు పెట్టడంతో కార్యాలయంలో ఆయన చెప్పిందే రేటు...చేసిందే రిజిస్ట్రేషన్ ఆగిపొమ్మంటే ఇక ఆ ఫైలు ముందుకు కదలని పరిస్థితి. అడిగినంత చేతికందితేనే ఫైలు కదిలే పరిస్థితి. గత నెల రోజులుగా ఒకే రోజు 65 రిజిస్ట్రేషన్లు జరిగిన దాఖలాలు లేవని సమాచారం. రిజిస్టార్ సెలవు పెట్టడం ఆయనకు పూర్తి బాధ్యతలు రావడం అదే రోజు 65 రిజిస్ట్రేషన్లు జరగడం చకచకా జరిగిపోయాయి. ఈ క్రమంలో ఒక్క రోజులోనే అనధికారికంగా లక్షలు ఆదాయం గడించినట్లు విశ్వసనీయ సమాచారం. కార్యాలయం డబ్బుల వర్షంతో మునిగిపోయిందని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదు. ప్రతి ఫైలుకు ఒక రేటు విధించి మరీ ఫైళ్ళు కదిలిపోయాయి. ఏ చిన్న సమస్య ఉన్నా వేలల్లో వసూళ్ళకు తెరలేపారు. మునుపెన్నడూ లేని విధంగా సోమవారం రిజిస్ట్రేషన్లు జరిగాయనే డాక్యుమెంట్ రైటర్లే చర్చించుకోవడం గమనార్హం. అది కూడా స్థానికుల కన్నా ఇతరులే అధిక భాగం రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు ఉండడం మరో కొసమెరుపు. సోమవారం ఆయన ఒక్కడే ఉండడంతో ఇక ఆయనకు అడ్డూ అదుపూ లేకుండా అక్రమ వసూళ్ళకు పాల్పడ్డారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గజాల్లో ఉన్న స్థలాన్ని కూడా ఆయన పొలం కింద చేశారంటే ఇక ఏ స్థాయిలో సోమవారం రిజిస్ట్రేషన్లు జరిగాయో ఊహించుకోవచ్చు. ఏ రిజిస్టర్ లో ఏ సమస్య ఉన్నా వాటన్నింటిని పక్కన పెట్టి మరీ ఆయన రిజిస్ట్రేషన్లు చేశాడని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అందుకు తగిన ప్రతిఫలం కూడా భారీగానే వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపస్తున్నాయి. మరి సోమవారం జరిగిన రిజిస్ట్రేషన్లను జిల్లా రిజిస్టార్, జిల్లా కలెక్టర్ పరిశీలిస్తే వాస్తవాలు వెలుగుచూసే అవకాశం లేకపోలేదు. మరి జిల్లా కలెక్టర్, జిల్లా రిజిస్ట్రార్ ఆ దిశగా చర్యలు తీసుకుంటారో లేక మౌనంగా ఉండిపోతారో వేచి చూద్దాం...!

# కొనకనమిట్ల సంక్షేమాధికారి సస్పెండ్

## ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 2)

విధులపట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహించిన కొనకనమిట్ల మండల సాంఘిక సంక్షేమ వసతి గృహ సంక్షేమాధికారిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కొనకనమిట్లలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలోని విద్యార్థులు ఆదివారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం లేక ఆకలితో విలవిల లాడి చివరకు తల్లిదండ్రులకు ఇంటికి వెళ్ళిపోయిన సంఘటన పై విచారణ జరపాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. విచారణ నివేదికలో సంబంధిత వసతి గృహ సంక్షేమాధికారి పర్యవేక్షణ లోపం వలన విద్యార్థులకు సకాలంలో భోజనం అందించకపోవటం వలన సంబంధిత వసతి గృహ సంక్షేమాధికారి, కామాటిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని అందరు సహాయ సాంఘిక సంక్షేమాధికారులు, వసతి గృహ సంక్షేమాధికారులు, నాల్గవ తరగతి సిబ్బంది తమ, తమ విధుల పట్ల అత్యంత బాధ్యతతో వ్యవహరించి, విద్యార్థుల సంక్షేమం, భోజన ఏర్పాట్లు, పరిశుభ్రత, రోజువారీ పర్యవేక్షణ విధులను సమయానికి, విధి ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించిన సందర్భంలో సంబంధితుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సాంఘీక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ యన్ లక్ష్మా నాయక్ మీడియాకు తెలియజేశారు.

# దశాబ్దాల కాలం నాటి చిరకాల స్వప్నం మార్కాపురం జిల్లా

జనవరి 1 నుండి మార్కాపురం జిల్లాలో పరిపాలన విభాగాలన్నీ ప్రారంభం

వెనుకబడిన గిద్దలూరుకు 2027 నాటికీ డివిజన్ హెూదా

రాబోయే తరాలకు భవిష్యత్తును అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మార్కాపురం జిల్లా సాధనలో గిద్దలూరు జేఏసీ నాయకుల కృషి అభినందనీయం

2027 నాటికీ లక్ష ఇరవై వేల ఎకరాలకు వెలుగొండ జలాలు అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ




4

## మార్కాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున్ తల్లిని పరామర్శించిన ఎమ్మెల్యే కందుల





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 2)

మార్కాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున్ తల్లి అనారోగ్యంతో హైదరాబాదులో చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు కుమార్తె హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న రిహాబిలిటేషన్ నందు చికిత్స పొందుతున్నారు. మంగళవారం ఆమెను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి రామిరెడ్డిలు పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వైద్యులను అడిగి ఆమె ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## ఆంధ్రప్రదేశ్ ఉద్యానవన పంటల అభివృద్ధి పై మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 2)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యానవన పంటల సమగ్ర అభివృద్ధికి మిడ్ పథకం క్రింద ప్రాజెక్టు ప్రతిపాదనలు, కేటాయించిన, వాడిన నిధులు, లబ్ధిదారులు, అభివృద్ధి చర్యల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ మంత్రి రామనాథ్ ఠాకూర్ సమాధానమిస్తూ 2025-26లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఉద్యానవన పంటల సమగ్ర అభివృద్ధికి మిద్ పథకం క్రింద వచ్చిన 71 ప్రాజెక్టు ప్రతిపాదనలు ఆమోదింప బడ్డాయని, దేశం మొత్తంలో గత ఇదు సంవత్సరాలలో 2021-22 లో 13914 యూనిట్లు, 2022-23లో 14092 యూనిట్లు, 2023-24 లో 10799 యూనిట్లు, 2024-25లో 11919 యూనిట్లు, 2025-26లో 8281 యూనిట్లు మంజూరయ్యాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తంలో 71 ప్రాజెక్టులకు రూ.7230 లక్షలు మంజూరు కాగా, ప్రకాశం జిల్లాలో 9 ప్రాజెక్టులు మంజురయ్యాయన్నారు. రాష్ట్రం మొత్తంలో 1,750 మంది రైతులు లబ్దిపొందగా, ప్రకాశం జిల్లాలో 87 మంది రైతులు లబ్దిపొందారని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## మొగిలిచర్లలో హుండీ లెక్కింపు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 2)

లింగసముద్రం మండలం లోని మొగిలిచర్ల గ్రామంలో ఉన్న దత్తాత్రేయ స్వామివారి హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. భక్తులు సమర్పించు మొక్కుబడుల హుండీ ద్వారా రూ.14,85,251లు, అన్నదానం హుండీ ద్వారా రూ.4,60,262లు వచ్చినట్లు ఆలయ ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు. రెండు హుండీల ద్వారా రూ.19,45,513లు వచ్చినట్లు తెలియజేశారు. హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ, ధర్మాదాయశాఖ కందుకూరు ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పర్యవేక్షించారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, శ్రీ కృష్ణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# దశాబ్దాల కాలం నాటి చిరకాల స్వప్నం మార్కాపురం జిల్లా














(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, డిసెంబర్ 2)

పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల దశాబ్దాల కాలం నాటి చిరకాల స్వప్నం మార్కాపురం జిల్లా అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. మార్కాపురం జిల్లాను ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లకు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తూ గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థులు వేలాది మంది పాల్గొన్నారు. థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ హోరెత్తింది. ర్యాలీ అనంతరం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు ఎమ్మెల్యే పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా "మార్కాపురం జిల్లా" గా ప్రకటిస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారమే నేడు జిల్లాను ప్రకటించటం కూటమి ప్రభుత్వ విశ్వసనీయతకు నిదర్శనమన్నారు. డిసెంబర్ 30 నాటికి అధికార యంత్రాంగం మార్కాపురం జిల్లాకు మార్పు చేసి, జనవరి 1 నుండి నూతన జిల్లా నుండే పరిపాలన కొనసాగుతుందన్నారు. పశ్చిమ ప్రాంత అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, 2027 నాటికి వెలుగొండ ప్రాజెక్ట్ ద్వారా లక్ష 20 వేల ఎకరా లకు సాగునీరు అందించటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వెనుకబడిన గిద్దలూరును కూడా 2027 నాటికి డివిజన్ చేస్తానని సీఎం హామీ ఇచ్చారన్నారు. రాబోయే భావితరాలకు భవిష్యత్తును అందించటమే లక్ష్యంగా తమ పాలన కొనసాగుతుందని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి విద్యార్థుల భవితకు కృషి చేస్తున్నారన్నారు. మార్కాపురం జిల్లా సాధనలో గిద్దలూరు జేఏసీ నాయకుల కృషి అభినందనీయమని గతంలో వారు 51 రోజుల పాటు జిల్లా సాధన కోసం అహర్నిశలు పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా జేఏసీ నాయకులు, విద్యార్థులు, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, మాజీ సైనికులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని గిద్దలూరు జేఏసీ ఆధ్వర్యంలో కన్వీనర్ కొండేటి రాజా, కోకన్వీనర్ శివాపురం మురళీకృష్ణ, గౌరవ సలహాదారులు పాలుగుళ్ల శివారెడ్డి, దుత్తా బాలీశ్వరయ్య, ఓ వెంకటయ్యలు దగ్గరుండి పర్యవేక్షించారు

# రైతన్న మీకోసం వర్క్‌షాప్ ను విజయవంతం చేయాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 2)

సూచనలు చేశారు. ఓడిఎఫ్ ప్లస్ నమోదులో ఉండే సాంకేతిక సమస్యలను అధిగమించాలని, ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ల ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని దీనికి సంబంధించి రెవెన్యూ డివిజన్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆయన జిల్లా పంచాయతీ అధికారికి సూచనలు చేశారు. ఐ హెచ్ హెచ్ ఎల్ ఎస్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్వహణలో ఇచ్చిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని ఆయన అధికారులు సూచించారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించి చీరాలలో ఐ హెచ్ హెచ్ ఎల్ ఎస్ పనులు ప్రారంభించకపోవడం గల కారణాలపై ఆయన ఆరా తీశారు. గ్రామాలలోనూ, పురపాలక రైతాంగానికి లాభాలు తెచ్చిపెట్టే మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న పంటలేవో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు మాట్లాడుతూ మార్కెట్లో గిరాకీ పంటలు ఏవో, వాటికి ప్రభుత్వం ఏ విధంగా గిట్టుబాటు ధరలు ఇస్తుందో, వాటిని ఎలా సేకరిస్తారో, రైతాంగానికి నగదు ఎలా చెల్లిస్తారో ప్రభుత్వం చెప్పాలని సంఘాలలోని ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయాలని, నీటిని క్లోరినేషన్, ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ సంబంధ నివేదికలను ఆయన పరిశీలించారు. ఎంపీడీవోలు ప్రతి గ్రామాన్ని సందర్శించి నివేదికలు అందజేయాలని ఆయన అన్నారు. స్వామిత్వ సర్వేలో పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. స్వామిత్వ లో మండలాల వారీగా గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి చేయాలని, వెక్టరైజేషన్ విషయంలో ఇచ్చిన లక్ష్యాల మేరకు పనులు పూర్తి చేయాలని ఆయన అన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద ఎంపికైన గ్రామాల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, పూర్తయిన పనులను తనిఖీ చేసి ఫోటోలు సమర్పించాలని, నిర్వహించిన పనుల వారి నివేదికలు అందజేయాలని ఆయన బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. గ్రామపంచాయతీ ఆదాయ వనరులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జిల్లా పంచాయతీ అధికారిని ఆరా తీశారు. ప్రతి గ్రామంలో ఇంటి పన్ను వసూళ్ల, ప్రకటనలు, వినియోగ చార్జీలు, టెలికం టవర్స్, లేఅవుట్లు, భవన నిర్మాణ అనుమతులు, ధ్రువపత్రాల జారీ ఫీజులు, వేలం పాటలు, చేపల చెరువులు, షాపింగ్ కాంప్లెక్స్ అద్దెలు, పండుగలు, ఉత్సవాల పై దృష్టి పెట్టి ఆదాయం పెంచాలని ఆయన జిల్లా పంచాయితీ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, డిఎల్‌డిఓ విజయలక్ష్మి, సాంఘిక సంక్షేమ అధికారి రాజ్ దెబోరా, జిల్లా పౌర సరఫరాల అధికారి జమీర్ భాష, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, వీక్షణ సమావేశం ద్వారా మండల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంఏఓలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు లాభాలు తెచ్చిపెట్టే గిరాకీ పంటలేవో ప్రభుత్వం చెప్పాలి

డిమాండ్ చేశారు. డబల్ ఇంజన్ సర్కార్లో ఏ పంటకు గిట్టుబాటు ధరలు లేక, ఏ పంటలు వేయాలో అర్థం కాక రైతులు అయోమయ స్థితిలో ఉన్నారన్నారు. దేశంలో రైతుల ప్రయోజనాలపై గాని, పంటల గిట్టుబాటు ధరలపై గాని, ముందస్తు ప్రణాళికలపై గాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు ఒక్క సమీక్ష సమావేశం కూడా ఏర్పాటు చేయకపోవడం, వారికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో మిరప సాగుకు ఎకరాకు రెండు లక్షల మేర పెట్టుబడులు అయితే, ఇటీవల వచ్చిన వరుస తుఫానులతో నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ. 10 వేలు నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించటం విడ్డూరంగా ఉందన్నారు. లక్షల్లో నష్టపోతే, వేళల్లో పరిహారం ఇస్తారా అని ప్రశ్నించారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ కాళ్ల వద్ద దేశ సార్వభౌమాధికాకాన్ని తాకట్టు పెట్టి ఎటువంటి శాస్త్రీయత లేని జన్యు మార్పిడి మొక్కజొన్న, సోయాబీన్స్ దిగుమతికి ఒప్పందం కుదుర్చుకోవటం దుర్మార్గమన్నారు. దీని కారణంగా దేశీయంగా క్వింటా రూ. 2400 ధర ఉన్న మొక్కజొన్న నేడు రూ. 1600 కు పడిపోయింది. ఎవరి ప్రయోజనాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ఒంగోలు, సంతనూతలపాడు, కొండేపి నియోజకవర్గాల పరిధిలో మూడు లక్షల క్వింటార్ల సెనగ గత రెండు సంవత్సరాలుగా కొనేవారు లేక కోల్డ్ స్టోరేజీలలో మగ్గుతున్నాయన్నారు. గత నెలలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఆందోళన సందర్భంగా మార్క్ ఫెడ్ అధికారులు శనగ కొనుగోలు కోసం ప్రభుత్వానికి అనుమతులు కోరుతున్నామని, అనుమతులు రాగానే పంటను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే తర్వాత తెలిసిన విషయం ఏమిటంటే ఈ రబి సీజన్లో పండించిన పంటను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అనుమతించినట్టు తెలిసిందన్నారు. మరి కోల్డ్ స్టోరేజ్ లో మగ్గుతున్న పంట సంగతి చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సెనగ పై 30% నుండి దిగుమతి సుంకాలను తగ్గించిన కారణంగా క్వింటా కాక్ -2 రకం రూ. 10,500, జే జే 11 రకం రూ. 8,500 నుండి రూ. 5,500 కు ధరలు పడిపోయాయన్నారు. సరాసరిన రైతుకు ఎకరాకు రూ. 40 వేలు మేర నష్టం వాటిల్లుతుందన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం వర్జీనియా పొగాకు సాగులో రైతులకు లాభాలు వచ్చాయన్నారు. దీంతో గతేడాది బ్యార్ని కి మించి పొగాకు ఉత్పత్తికి అనుమతులు ఇచ్చారన్నారు.

దాదాపు పొగాకు కొడుగోలు ఏడున్నర నెలపాటు సాగింది అన్నారు. దీంతో పొగాకులో తూకం, నాణ్యత లోపించిందన్నారు. రైతులు తెచ్చిన పెట్టుబడిలా వడ్డీలు పెరిగాయి అన్నారు. గత ఏడాది సరాసరిన కిలో పొగాకు రూ. 276 పలికితే ఈ ఏడాది మాత్రం రూ. 220 మాత్రమే దక్కిందన్నారు. దీంతో రైతులు కిలోకు రూ. 55 మేరా నష్టం వాటిలిందన్నారు. 20% ధరలు తగ్గాయన్నారు.సరాసరిన ద్రవ్యోల్బనం చూసుకుంటే 30% నష్టం వాటిల్లుతున్నట్టు తెలుస్తుందన్నారు. ఇప్పటికే పొగాకు నారు మూట రేటు రూ. 7వేల కు చేరటంతో పొగాకు సాగు వెయ్యాలా వద్దా అని రైతులు ఆలోచనలో పడ్డారన్నారు. గిట్టుబాటు ధరలపై రైతులకు భరోసా ఇచ్చేవారు కరువయ్యారన్నారు. అలాగే బర్లీ పొగాకు పరిస్థితి కూడా ఆగమ్య గోచరంగా ఉందన్నారు. గతేడాది పండించిన పంటను కొనుగోలు చేసే వారు లేక నానా ఇబ్బందులు పడ్డారన్నారు. రైతాంగ ఆందోళనలతో ప్రభుత్వం నిధులు కేటాయించిందే తప్ప సక్రమంగా కొనుగోలు జరగలేదన్నారు. ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ జిల్లాలో రబి సీజన్లో లక్ష 43 వేల హెక్టార్లలో సాగు జరగవలసి ఉండగా ఇప్పటివరకు కేవలం 28 వేల 600 హెక్టార్లలో మాత్రమే పంటలు సాగయ్యాయన్నారు. ఏ పంటలు వేసుకోవాలో అర్థం కాక రైతులు సాగుకు దూరంగా ఉన్నారన్నారు. ఖరీఫ్ లో సాగు చేసిన పంటలు ఇళ్ల వద్దనే నిల్వ ఉన్నాయన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం రైతన్న మీకోసం అనే పేరుతో మరోసారి రాష్ట్ర రైతాంగని మోసగించేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమానికి వచ్చే అధికారులను, ప్రజా ప్రతినిధులను రైతులు ఏ పంటలు వేస్తే గిట్టుబాటు ధర ఇస్తారో నిలదీయాలని పిలుపునిచ్చారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు సాగర్ మాట్లాడుతూ దేశంలో రైతాంగం పండిస్తున్న ఏ పంటలకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. కౌలు రైతుల పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. కనీసం నష్ట పరిహారాలు ఇవ్వకపోగా, బ్యాంకులు పంట రుణాలు కూడా ఇవ్వడం లేదన్నారు.

కౌలు రైతుల గుర్తింపు కార్డులు ఇవ్వటానికి కూడా ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అఖిలభారత విప్లవ రైతు సంఘం నాయకులు భీమవరపు సుబ్బారావు మాట్లాడుతూ జామాయిల్, సుబాబుల్ రైతులు మధ్యవర్తుల చేతుల్లో పడి తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. 2014 జామాయిల్, సుబాబుల్ లను వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా కొనుగోలు చేయించి, రైతులకు వ్యవసాయ మార్కెట్ కమిటీలే డబ్బులు చెల్లించి, ఆ తర్వాత వ్యవసాయ మార్కెట్ కమిటీలు కంపెనీలకు అమ్ముకునే వెసులుబాటు ఉండేది. దీంతో రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ కర్రను అమ్ముకునే వారన్నారు. అయితే నేడు దళారీల చేతుల్లో పడి కర్ర రైతు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పాత విధానాన్ని తిరిగి అమల్లోకి తేవాలని డిమాండ్ చేశారు.

# మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లను పండుగ వాతావరణంలో నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 2)

మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లను విద్యాశాఖ అధికారులు పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మెగా పీటీఎంపై విద్యాశాఖ జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో మంగళవారం ఆయన స్థానిక కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ఈనెల 5వ తేదీన మెగా పీటీఎం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న 1,405 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాలను ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించాలన్నారు. ప్రతి పాఠశాలలో హెూలీ స్టిక్ ప్రోగ్రెస్ కార్డులను విద్యార్థులకు ఇవ్వాల్సి ఉందన్నారు. తక్షణమే కార్డులను ప్రింటింగ్ చేయించాలన్నారు. ప్రతి పాఠశాలలో స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, పోలీస్, వైద్య శాఖ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులిద్దరూ హాజరు కావాలన్నారు. ఎవరెవరు ఏ ప్రాంతంలో హాజరవుతున్నారో జిల్లా కేంద్రానికి స్పష్టమైన సమాచారం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ బడిలో మౌలిక సదుపాయాల కల్పన, యూనిఫామ్, మధ్యాహ్న భోజన పథకం, నాణ్యమైన విద్యా బోధన, మంచి భవిష్యత్తు ఉంటుందనే విషయాలపై పీటీఎం కార్యక్రమంలో అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలకు మంజూరైన పరికరాలు, ఆట వస్తువులన్నింటిని పీటీఎం కార్యక్రమంలో ప్రదర్శనకు ఉంచాలని కలెక్టర్ తెలిపారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలను పీటీఎంకు ఆహ్వానించాలన్నారు. ఏ పాఠశాలలోనూ ఫ్లెక్సీలు కట్టరాదన్నారు. పదో తరగతి పరీక్షల్లో 100శాతం విద్యార్థుల ఉత్తీర్ణత ఉండాలన్నారు. విద్యార్థుల సామర్థ్యం గుర్తించే సమయంలో నిర్దిష్ట






జాగ్రత్తలు పాటించాలన్నారు. అపార్ ఐడి నూరు శాతం నవీకరణ చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల మహిళల జీవనోపాదులు వృద్ధి చేయాలని కలెక్టర్ అన్నారు. సెర్ప్ ద్వారా అమలయ్యే పథకాలను పొదుపు మహిళలందరికీ చేరువయ్యేలా పర్యవేక్షించాలన్నారు. 1,200 పాడి గేదెల యూనిట్లను పొదుపు మహిళలకు మంజూరు చేయాలని ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా ఉందన్నారు. ఇప్పటివరకు కేవలం 154 మాత్రమే గ్రౌండింగ్ చేయడమేమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు యూనిట్లను మంజూరు చేయడంలో పురోగతి కనిపించాలన్నారు. ఇందుకొరకు నెలవారి ప్రణాళికల రూపొందించుకోవాలన్నారు. సంక్షేమ శాఖలు సమర్థంగా పనిచేయాలని విద్యార్థులకు మేలు జరగడం లక్ష్యమన్నారు. నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ఉద్దేశమన్నారు. సంక్షేమశాఖల అధికారులు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిఈఓ పురుషోత్తం, డిఆర్‌డిఏ పీడీ లవన్న, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని రాజదిబోరా, జిల్లా మండల స్థాయి అధికారులు, కళాశాలల ప్రధానాచార్యులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం, రోగుల సౌకర్యాల పై జీజీహెచ్‌లో సమీక్ష

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 2)





జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిజిహెచ్ ఒంగోలులో పారిశుధ్యం, రోగుల సౌకర్యాల పై సమీక్ష నిర్వహించామని ఈ మేరకు శానిటేషన్ ఆడిట్ నిర్వహించామని, ఎంఓయూ ప్రకారం అన్ని రకాల పరికరాలు మానవ వనరులను పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఏజెన్సీ వారిని ఆదేశించడం జరిగిందని జిజిహెచ్ సూపరెంటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు తెలిపారు. ఆసుపత్రిలో అడ్మినిస్ట్రేటర్ అద్దయ్య, అడిషనల్ డైరెక్టర్ అనిల్ కుమార్‌రెడ్డిలతో కలిసి ఆడిట్ నిర్వహించి ప్రస్తుతం ఏజెన్సీ తీసుకున్న చర్యల పై చర్చించారు. శానిటేషన్ పనుల కోసం ఏజెన్సీ సమకూర్చుకున్న పరికరాలు అయినటువంటి ప్రెషర్ పంప్స్, వాక్యూమ్ క్లీనర్లు, డిస్టబిన్స్‌లను పరిశీలించారు. మనుషులు కొన్ని చోట్ల శుభ్రం చెయ్యలేని పరిస్థితులు ఉంటాయి అని వాటి స్థానాల్లో పరికరాలను వాడాలని, ఈ మేరకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బందికి సరిపడా యూనిఫార్మ్, ఇతర అవసరమైన సదుపాయాలూ కల్పించాలని ఆదేశించారు. వేస్ట్‌ను తలరించే సమయంలో వీల్ చైర్స్, స్ట్రెచర్లు వాడొద్దని సూచించారు. అందుకు అవసరమైన ట్రాలీ లను సిద్ధం చేసారని తెలిపారు. మెడికల్ వేస్ట్ వ్యర్థాల నిర్వహణ, పలు విభాగాల్లో పారిశుధ్యం మెరుగు పడాల్సిన అవసరం ఉందని ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పూడుకుపోయిన డ్రైనేజీ లో వ్యర్థాల తొలగింపు ఒకటి రెండు రోజుల్లో పూర్తవుతుందని ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు. పూర్తి స్థాయి ఆడిట్‌లో మరికొన్ని పరికరాలు, కంస్యూబల్స్ సమకూర్చుకోవాల్సి ఉందన్నారు. జిజిహెచ్‌లో వివిధ విభాగాల్లో శానిటేషన్, సెక్యూరిటీ లాంటి ముఖ్యమైన అంశాల్లో డాక్టర్ లు పర్యవేక్షిస్తారు అని, అంతే కాకుండా పని మదింపు విషయంలో హెచ్‌వోడీల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకొని ఆ మేరకు ( వర్క్ అస్సెస్మెంట్ ) జరుగుతుందని తెలిపారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలి అన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమీక్షలో అడ్మినిస్ట్రేటర్ కె అద్దయ్య, అడిషనల్ డైరెక్టర్ అనిల్ కుమార్‌రెడ్డి , సీఎస్ఆర్ఎం డాక్టర్ మాధవీలత, ఏజెన్సీ ప్రతినిధులు, వివిధ విభాగాల వైద్యులు పాల్గొన్నారు.

# చెత్త తరలించు వాహనాలకు ఇన్సురెన్సులు చేయించి కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించండి

## సిఐటియు ఆధ్వర్యంలో రవాణా శాఖ అధికారికి వినతి

(షణ్ముఖ వెలుగు, బద్వేలు, డిసెంబర్ 2)

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్(సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బద్వేలు పురపాలక సంఘంలో చెత్త తరలించు వాహనాలకు ఫిట్నెస్ పరీక్షలు,ఇన్సూరెన్సులు, చేయుటకు శాఖపరమైన చర్యలు తీసుకోవాలని రవాణాశాఖ అధికారికి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కమిటీ సభ్యులు పిచాంద్ బాషా మాట్లాడుతూ బద్వేలు పురపాలక సంఘ పరిధిలో నివసించు ప్రజలందరి ఆరోగ్యం కోసం సమాజంలో ఎవరు చేయలేని పనులను తమ ప్రాణాలను పణంగా పెట్టి అహర్నిశలు పట్టణంలో ప్రజలు విసర్జించిన మల, మూత్రాలను, వాడిపడేసిన చెత్తను, వ్యర్థాలను, చనిపోయిన జంతు కళేబారాలను పట్టణానికి దూరంగా తరలించడానికి, మురుగు కాలువలను శుభ్రం చేయడానికి శ్రమిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులందరూ ఎక్కువ శాతం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నిరుపేదలని, కార్మికులందరూ చెత్త వాహనాలలో పట్టణంలో ప్రజలు సంచరించూ రద్దీ ఉన్న ప్రాంతాలలో, ఇరుకుదారులలో ప్రతి నిత్యం తిరుగుతూ పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తుంటారని, చెత్త తరలించే వాహనాలకు బ్రేకులు,క్లచ్చులు సరిగా పనిచేయక, ఇంజన్, గేరు,లిఫ్ట ఆయిల్స్ సరైన మోతాదులో లేక, ఫిల్టర్స్ మార్పు చేయక, సెల్ఫ్ మోటార్స్ పనిచేయక, సిగ్నల్ లైట్లు, హెడ్లైట్లు లేక, టాపులు లేక, ట్రాలీలు తృప్పు పట్టిపోవడం, వాహనాలకు ఇన్సూరెన్స్ లు లేక నిత్యం భయాందోళనతో ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కార్మికుల కుటుంబాల పరిస్థితి ఏమిటని,ఫిట్నెస్ పరీక్షల కోసం రవాణా శాఖ కార్యాలయానికి వాహనాలు వచ్చిన దాఖలాలు లేవని, నిరుపేద పారిశుద్ధ్య కార్మికులపై సమస్యపై స్పందించి చెత్త తరలించు వాహనాలకు ఫిట్నెస్ పరీక్షలు, ఇన్సూరెన్స్ లు, పొల్యూషన్ సర్టిఫికెట్స్ తీసుకొనుటకు గాను శాఖపరమైన చర్యలు తీసుకోని కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ షరీఫ్, ఉపాధ్యక్షులు పత్తూరు యువరాజు, సహాయ కార్యదర్శులు సోమేశుల నరసింహ, చాపల్లి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.




# నూతన సీఐని కలిసిన నాయకులు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, డిసెంబర్ 2)

కనిగిరి నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఉప్పుటూరి శ్రీనివాసరావుని మంగళవారం పలువురు టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సిఐని కలిసిన వారిలో హనుమంతునిపాడు మండల క్లస్టర్ ఇంచార్జి గాయం తిరుపతిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు కుందురు నారాయణరెడ్డి, గాయం సుబ్బారెడ్డి, బాష, బెంజిమేన్, మచిపోగు ఎర్రయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్‌గా డాక్టర్ ఇంద్రాణి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 2)

గత వారంలో కందుకూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి కొత్త మెడికల్ సూపరింటెండ్‌గా డాక్టర్ ఇంద్రాణి నియమితులైన సందర్భంగా మంగళవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించిన ఆమె, ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. డాక్టర్ ఇంద్రాణి మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది, వైద్యులతో సమన్వయం పెంచి కొత్త వైద్య సేవలను తీసుకురావడానికి కృషి చేయడంతో పాటు కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి రాష్ట్రంలోనే మంచి పేరు తీసుకురావడానికి కృషి చేస్తాను అని సేవా కార్యక్రమాల్లో పారదర్శకత, రోగుల సమస్యల పరిష్కారం, అత్యవసర సేవల బలోపేతానికి కృషి చేస్తానని ఇంద్రాణి హామీ ఇచ్చారు. కందుకూరు ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపర్డెంట్ బాధ్యతలు స్వీకరించిని డాక్టర్ ఇంద్రాణిని ఆసుపత్రి సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యుత్ ప్రమాద బాధితులకు కూటమి ప్రభుత్వం అండ

## బాధిత కుటుంబాలను పరామర్శించిన టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, డిసెంబర్ 2)

మండలంలోని కొత్త అన్న సముద్రం గ్రామంలో సోమవారం ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ ప్రమాదంలో మరణించిన పచ్చిగొర్ల విజయ్, వీర్నాపాటి దేవయ్య కుటుంబాలను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. కూటమి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని ధైర్యం తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మృతి చెందిన వారి కుటుంబాలతో ఫోన్‌లో మాట్లాడి మృతి చెందిన వారి ఇరువురికి త్వరలోనే రూ.5 లక్షల చొప్పున అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం గాయపడిన పచ్చిగొర్ల పిచ్చయ్య, యోహాన్, దావీదులను వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ఎరిక్షన్ బాబు వారికి తన సొంత నిధుల నుంచి రూ.40,000లు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, మండల తాసిల్దార్ కృష్ణమోహన్, మండల అధ్యక్షులు మేకల వలరాజు, టీడీపీ నాయకులు దేవినేని సలమయ్య, మల్లెల అల్లూరిరెడ్డి, మండల తెలుగుయువత అధ్యక్షులు గుత్తా శ్రీనివాస్ చౌదరి (చంటి), కూటమి నాయకులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కేసులపై కలెక్టరేట్ సిబ్బంది మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**





**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 2)**

కోర్టు కేసులపై కలెక్టరేట్ సిబ్బంది మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయం సిబ్బందితో మంగళవారం ఆయన స్థానిక న్యూ విసి హాల్ లో సమావేశమయ్యారు కేసులను నిశితంగా పరిశీలించిన తదుపరి వాటికి దస్త్రాలను సిద్ధం చేయాలని కలెక్టర్ చెప్పారు. భూ సేకరణకు సంబంధించిన కోర్టు కేసులలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టరేట్ సెక్షన్స్ లో పనిచేస్తున్న వారంతా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను అధ్యయనం చేయాలి, అవగాహన పొందాలని ఆయన పలు సూచనలు చేశారు. సమస్యలు ఉత్పన్నం గాకుండా దస్త్రాలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, వెబ్ ల్యాండ్ ఇడియం కుమార్ రాజన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెంచలయ్యకు గ్రామాల్లో నివాళులు





**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిశంబర్ 2)**

నెల్లూరు జిల్లాలో గంజాయి మాఫియా చేతిలో మరణించిన కామ్రేడ్ పెంచలయ్యకి మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని నిప్పట్లపాడు, కెవి పాలెం గ్రామంలో నివాళు లర్పించారు. ఈ సందర్భంగ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు, సిఐటియు జిల్లా నాయకులు పి ఆంజనేయులు మాట్లాడుతూ నెల్లూరు పట్టణం వేదాయపాలెం సమీపంలో ఆర్డిటి కాలనీలో సిపిఎం కార్యకర్త, యువ నాయకుడు, ప్రజా కళాకారుడు కామ్రేడ్ కే పెంచలయ్య హత్యను ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. అసాంఘిక గంజాయి గుండాల దాడిలో హత్యకు గురైన పెంచలయ్య మృతికి సంతాపం ప్రకటించారు. హత్య చేసిన గుండాలను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆ ప్రాంతంలోని వారు గంజాయి బారిన పడకుండా యువతను చైతన్య పరుస్తున్నందున ఓర్చుకోలేని గంజాయి వ్యాపారం చేస్తున్న ముఠా హత్యకు పాల్పడిందన్నారు. ఇలాంటి ముఠాల పై కఠినంగా ఉక్కు పాదం మోపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పొత్తూరి సురేష్ అధ్యక్షత వహించారు. నిప్పట్లపాడులో సిఐటియూ మండల కన్వీనర్ సేలం ఆదినారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బెజవాడ శ్రీను, మండల నాయకులు కొల్లూరు వెంకటేశ్వర్లు, ఎన్ కృష్ణయ్య, పి రామారావు, సిఐటియు నాయకులు నుగ్గు శ్రీను, ప్రభుదాసు, ప్రసాద్, ఎం శ్రీను, దర్శి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్ కి వ్యతిరేకంగా పనిచేయడం నేరమా అందుకా పెంచలయ్యను హత్య చేయడం




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 2)**

గంజాయి, డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాటం చేసి కిరాయి గుండాలచే హత్య గావించబడిన కామ్రేడ్ పెంచలయ్య మృతికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు వ్యవస్థ ముందు చూపుతో వ్యవహరించాలని, డ్రగ్స్, గంజాయి విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, గంజాయి డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో అసువులు బాసిన పెంచలయ్యకు ఘనమైన నివాళు లర్పిస్తూ ఈరోజు సిపిఎం నెల్లూరు జిల్లా కమిటీ పిలుపుమేరకు జిల్లా వ్యాప్త బంద్ పిలుపు లో భాగంగా ఉలవపాడు అంబేద్కర్ బొమ్మ సెంటర్ లో ఈరోజు నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ, సీపీఐ, వైయస్సార్సీపి, బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు పాల్గొని పెంచలయ్య హత్యను ఖండించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వామపక్ష పార్టీల, ప్రజాసంఘాల, ప్రతిపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ నెల్లూరు నగర కార్పొరేషన్ లోని కల్లూరు పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద ఉన్న ఆర్టీడీ కాలనీలో నివాసముంటున్న సిపిఎం కార్యకర్త, ప్రజా కళాకారుడు, యువకుడు పెంచలయ్యను గంజాయి విక్రయాలను చేస్తున్న గ్యాంగ్ లీడర్ అయిన అరవ కామాక్షి బృందం అత్యంత కిరాతకంగా కత్తులు గొడ్డళ్లతో దాడి చేసి చంపడాన్ని తీవ్రంగా నిరసించారు. ఆర్ టి డి కాలనీలో అక్రమంగా గంజాయి విక్రయాలు చేస్తూ, అక్కడ యువతను చెడు మార్గాలు పట్టిస్తూ, వారిని మత్తుకు బానిసలుగా చేస్తూ, యువత భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్న కామాక్షి ఆగడాలను అడ్డుకోవడం పెంచలయ్య చేసిన నేరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం, పోలీసు అధికారులు చేయాల్సిన పనిని సిపిఎం కార్యకర్తలు, పెంచలయ్య చేశారని పేర్కొన్నారు. అందుకే కామాక్షి కక్ష కట్టి పెంచలయ్య ను హతమార్చడానికి పథకం వేసిందని పేర్కొన్నారు. పెంచలయ్య హత్యలో పాల్గొన్న వారందరినీ ప్రభుత్వం, పోలీసులు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే ఇలాంటి సంఘ విగ్రహ శక్తులు పెట్రేగిపోతారని పేర్కొన్నారు. పౌర సమాజమంతా ఈ దాడి ని ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం ప్రాంతీయ కమిటీ నాయకులు కత్తి. సుజాత,వైయస్సార్సీపి మండల అధ్యక్షులు నన్నం పోతురాజు,139 బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ మిరియం.శ్రీనువాసులు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీజిల్లా నాయకులు ఆర్. మోహన్, సిపిఐ నాయకులు దాసరి వెంకటరావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ నాయకులు కొమరగిరి వెంకటేశ్వర్లు, పొట్లూరి రవి, జి ప్రసన్నకుమార్, జి శివకుమార్, మల్లవరపు అంకమ్మరావు, కత్తి. అనిల్, వీసం. సురేంద్ర, దనమ్మ, శిరీష,ఉలవపాడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ నాయకులు అమ్మనబ్రోలు బ్రహ్మయ్య జిల్లా ఎస్సీ సెల్ నాయకులు వెలిచెర్ల చంద్రశేఖర్ జిల్లా నాయకులు మరియు కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా నియోజకవర్గ యువజన బాగా అద్యక్షులు మద్దసాని నవీన్ మండల ముస్లిం నాయకులు సయ్యద్ దస్తగిరి సాహెబ్ మండల నాయకులు మానం సుబ్బారావు అహ్మద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సులపై స్పెషల్ డ్రైవ్







**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, డిసెంబర్ 2)**

ఆంధ్రప్రదేశ్ రవాణా కమిషనర్, ప్రకాశం జిల్లా ఉప రవాణా శాఖ అధికారి ఆర్ సుశీల ఆదేశాల మేరకు మార్కాపురం డివిజన్ పరిధిలో ఉన్న స్కూల్ బస్సులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో భాగంగా మార్కాపురంలో 21 స్కూల్ బస్సులను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలు భాగంగా 3స్కూల్ బస్సులకి ఎఫ్‌డీసీసీ లేని కారణంగా మార్కాపురం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ మాధవరావు నోటీసు ఇవ్వడం జరిగింది. నోటీసులో 10 రోజులు వారికి గడువిచ్చారు. పది రోజులలో ఎఫ్‌డీసీసీ లేని యడల బస్సులు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి బస్సు పాటించాల్సిన నియమాలను వివరించారు. ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఉండాలని, ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఉన్న దగ్గర అక్కడ ఉన్న సీట్లు తొలగించాలని, ప్రతి సీటు దగ్గర హేమర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఫైర్ సిలిండర్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్ ఉండాలని, వెహికల్ ఇంజిన్ కి తప్పనిసరిగా ఎఫ్‌డీఎస్ఎస్ బిగించాలన్నారు. 2019 అక్టోబర్ 1 తర్వాతి మోడల్ స్కూల్ బస్సులకి తప్పనిసరిగా ఎఫ్‌డీఎస్ఎస్ బిగించి ఉండాలి, అలా లేనియెడల స్కూల్ బస్సులకు జరిమానా విధించి సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా స్కూల్ బస్సు యాజమాన్యానికి ప్రభుత్వం పెట్టిన నియమాలను తప్పనిసరిగా పాటించాలని, అలా పాటించని యడల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానా విధించి వెహికల్ సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

# గంజాయి మాఫియాకు వ్యతిరేకంగా పోరాడిన పెంచలయ్య హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలి




**ఐద్వా డిమాండ్**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 2)**

గంజాయి మాఫియా హత్యాకాండకు బలైన ప్రజా నాట్యమండలి కళాకారుడు కె పెంచలయ్యను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, ఒంగోలు నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి డిమాండ్ చేశారు. పెంచలయ్య హత్యను ఖండిస్తూ మంగళవారం నగరంలోని చైతన్య కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి, మత్తు మందుల వినియోగం విపరీతంగా పెరిగిందని అన్నారు. ఒకవైపు వీధివీధిన మద్యం షాపులు, బెల్ట్ షాపులు విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని, మరొకవైపు విద్యాసంస్థల్లోనూ, కొన్ని బాయ్స్ హాస్టల్ లోనూ గంజాయి, మత్తుమందుల వినియోగం, వ్యాపారం అడ్డం ఆపు లేకుండా సాగుతున్నదని అన్నారు. ఈ మత్తులో దిగిన వారు ఎటువంటి అకృత్యాలకైనా తెగబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవి ఒక పెద్ద ఆదాయ వనరుగా ఉన్నందున ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు కూడా గుట్టు చప్పుడు కాకుండా ఈ ముఠాలను ప్రోత్సహించటం విచారకరమని అన్నారు. ఈ గంజాయి మాఫియా అధికార పార్టీ అండ చూసుకొని మత్తుమందుల సామ్రాజ్యాన్ని విస్తృత పరుచుకుంటున్నారని, వారి ఆగడాలను అడ్డుకున్న వారిపై బరితెగించి దాడులు చేస్తున్నారని అన్నారు. ఈ అక్రమ వ్యాపారస్తులు అనగారిన వర్గాలను, చిత్తుకాగితాలు ఏరుకునే పిల్లలను పావులుగా వాడుకొని తమ వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించుకుంటున్నారనీ అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పంచన చేరుతున్నారని, తద్వారా పోలీసుల నుండి రక్షణ పొందుతున్నారని తెలిపారు. ఇంత పెద్ద ఘటన జరిగితే ప్రభుత్వం మౌనం వహించడం సరికాదని ప్రభుత్వం పెంచలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయు జిల్లా నాయకులు జి రమేష్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కొల్లూరుపాడు ఆర్ టి డి కాలనీలో ఇటువంటి గంజాయి మాఫియా ఆగడాలను అడ్డుకునేందుకు పెంచలయ్య లాంటి యువకులు చాలా పెద్ద కృషి చేశారని తెలిపారు. ఈ గంజాయి మాఫియా ఆగడాలను అడ్డుకుంటున్నారనే కక్షతో పెంచలయ్యను అమానుషంగా హత్య చేశారని అన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరి మీద ఒకరు వాదులాడుకోవడం మాని ఈ మాఫియాను అరికట్టే కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిసెంబర్ 4న జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్

**కె.జి నుండి పీ.జి వరకు**

**విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు పిలుపు**



**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 2)**

మార్కాపురం మెడికల్ కాలేజీ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే నిర్మించాలని, జిల్లా యూనివర్సిటీ, త్రిబుల్ ఐటీ నిర్మాణాలు తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్ కు పిలుపు ఇవ్వడం జరిగింది. మార్కాపురం మెడికల్ కాలేజీని ప్రభుత్వ ఆధీనంలోనే నిర్మించాలి. ప్రకాశం జిల్లాకు కేటాయించిన యూనివర్శిటీ, ట్రిపుల్ ఐటి, దర్శి, ఎర్రగొండపాలెం మోడల్ డిగ్రీ కాలేజీల నిర్మాణం చేపట్టాలి. అర్హులైన విద్యార్థులందరికీ షరతులు లేకుండా తల్లికి వందనం ఇవ్వాలి. పెండింగ్‌లో వున్న ఫీజు బకాయిలు విడుదల చేయాలి, జీవో నెంబర్ 77రద్దు చేసి పిజికి రీయంబర్స్మెంట్ వర్తింపచేయాలి. సంక్షేమ హాస్టళ్ళకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు 3వేలు పెంచాలి, వార్డెన్, సిబ్బంది, ట్యూటర్ పోస్టులు భర్తీ చేయాలి, సొంత భవనాలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ పాఠశాలల విలీనాలను ఆపాలి, కార్పోరేట్ విద్యాసంస్థలను నియంత్రించాలి. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి. మార్కాపురం, గిద్దలూరులో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి. ఒంగోలులో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, చీమకుర్తిలో మైనింగ్ యూనివర్సిటీ, దర్శి డ్రైవింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 4న జరిగే బంద్‌కు సహకరించండి అని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు చీమకుర్తిలోని విద్యా సంస్థలకు బంద్ నోటీసులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి దేవరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కె విజయ్, మండల నాయకులు ప్రవీణ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ విద్యార్థులకు భారీ విజయం

**వీఎస్ కోడ్, వీఎన్‌సీ కంపెనీల్లో 20 మంది ఎంపిక**



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, డిసెంబర్ 2)**

కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ మార్కాపురంలో నిర్వహించిన వీఎస్ కోడ్, వీఎన్‌సీ సంయుక్త క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో మొత్తం 20 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల కళాశాల యాజమాన్యం ఆనందం వ్యక్తం చేసింది. ఈ నియామక కార్యక్రమానికి నేడు కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రంగనాయకులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఉద్యోగ నియామక ప్రక్రియలో విద్యార్థులు ప్రదర్శించిన సాంకేతిక దక్షత, సమస్యల పరిష్కార సామర్థ్యం, ఇంటర్వ్యూలలో కనబరిచిన ప్రొఫెషనల్ దృక్పథం ప్రశంసనీయమైనవి. విద్యార్థులు నిరంతర కృషి, క్రమశిక్షణ, మరియు ఉద్యోగావసరాలపై అవగాహనతో ఈ విజయాలను సాధించారని పేర్కొన్నారు. ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ప్రసన్న మురళి పేర్కొంటూ కిట్స్ ప్లేస్‌మెంట్ సెల్ విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు తగ్గట్టు తీర్చిదిద్దేందుకు సిస్టమాటిక్ ట్రైనింగ్, మాక్ ఇంటర్వ్యూలు, సాంకేతిక సెషన్లు, హెచ్‌ఆర్ మాడ్యూల్స్‌ను క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది. ఈ రోజు 20 మంది విద్యార్థులు ఎంపిక కావడం ఆ క్రమబద్ధమైన కార్యక్రమానికి ప్రతిఫలం" అన్నారు. ట్రైనింగ్ విభాగం అధికారి మనోహర్ తెలిపారు. "విద్యార్థులు శిక్షణా కార్యక్రమాల్లో చూపిన ఆసక్తి, కమ్యూనికేషన్ నైపుణ్యాలపై దృష్టి, మరియు సాంకేతిక అంశాలలో సాధన వీరి ఎంపికకు ముఖ్య కారణాలు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు కొనసాగుతున్న కృషిని ప్రశంసిస్తున్నామని పేర్కొన్నారు. ఈ నియామక కార్యక్రమంలో అన్ని విభాగాల విభాగాధిపతులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఎంపికైన విద్యార్థులు త్వరలోనే కంపెనీ నిర్వహించే డాక్యుమెంట్ వెరిఫికేషన్, ఆన్‌బోర్డింగ్, జాయినింగ్ ప్రక్రియలకు హాజరుకానున్నారు. కిట్స్ మార్కాపురం తన ప్లేస్‌మెంట్ బలం, విద్యార్థుల నైపుణ్యాలను మరోసారి పరిశ్రమల దృష్టికి తీసుకువచ్చిన

# విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపడానికి 5న మెగా పీటీఎం

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 2)

ప్రభుత్వ పాఠశాలలపై విశ్వసనీయత, విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపడానికి ఈనెల ఐదో తేదీన మెగా పీటీఎం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ బడులు బాగుంటేనే సమాజం బాగుంటుందని కలెక్టర్ చెప్పారు. విద్యార్థుల్లో ప్రతిభ పాటవాలను, సామర్థ్యాలను పెంపొందించడానికి మెగా పీటీఎం (పేరెంట్స్ టీచర్స్ మీటింగ్) నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థుల్లో నూరు శాతం ఉత్తీర్ణత, నూరు శాతం మార్కులు సాధించడానికి ఉపయుక్తం అవుతుందన్నారు. 1,405 పాఠశాలలు, 19 జూనియర్ కళాశాలలో పీటీఎం నిర్వహిస్తున్నామన్నారు. హెచ్ పి సి(హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్) ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని గుర్తించి, లోపాలను పూడ్చడానికి సమగ్ర ప్రణాళిక రూపొందించుకుంటామన్నారు. ఈ సమావేశాలకు తల్లిదండ్రులు ఇరువురు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ ఎం ద్వారా విద్యార్థుల్లో మ్యాథమెటిక్స్ సామర్థ్యం ఏ స్థాయిలో ఉందో గుర్తిస్తామన్నారు. ఈ ప్రక్రియ ఇప్పటికే 35 శాతం పూర్తయిందని, రానున్న రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. ప్రతిభావంతులను మరింత మెరుగుపరచడానికి, కొద్దిగా వెనుకబడిన వారిని ఎలా ముందుకు తీసుకువెళ్లాలో ఈ ప్రక్రియ ద్వారా ప్రణాళిక



రూపొందించుకుంటామన్నారు. పదో తరగతి విద్యార్థుల కొరకు వందరోజుల వార్షిక ప్రణాళిక రూపొందించుకుని ఆ దిశగా ముందుకు వెళ్తామన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి గజిటెడ్ ఆఫీసర్ కు కొన్ని పాఠశాలలను కేటాయిస్తామన్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులుగా ఎదగడానికి ఎలా చదవాలి అనే అంశాలపై ఆ విద్యార్థుల్లో సదరు గజిటెడ్ అధికారులు స్ఫూర్తి నింపే కార్యక్రమం చేపడతామన్నారు. విద్యార్థుల ఎదుగుదలకు నిరోధకాలుగా మారిన గంజాయి, మాదకద్రవ్యాల నుంచి బయటపడడంపై చైతన్య పరుస్తామని డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. విద్యార్థులపై సామాజిక మాధ్యమాల ప్రభావం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధపరిచేలా విద్యా వాలంటీర్లను నియామకం చేస్తామని కలెక్టర్ అన్నారు. నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేలా ఐదు నెలల కొరకు మాత్రమే విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేస్తామన్నారు. పాఠశాలలకు మంజూరైన పరికరాలు, వస్తువులు, లైబ్రరీ, క్రీడా సామగ్రిని పీటీఎంలో ఎగ్జిబిషన్ నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విశ్వసనీయత, ప్రాధాన్యతను ప్రజలకు తెలియపరుస్తామన్నారు. ధాన్యం సేకరణ బాపట్ల జిల్లాలో పారదర్శకతతో సాగుతోందని కలెక్టర్ చెప్పారు. 7600 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటికే కొనుగోలు చేశామన్నారు. డిసెంబర్ రెండో వారం నుంచి వరి పంట కోత మరింతగా పెరుగుతోందని, ఆ సమయంలో ధాన్యం సేకరణ సమర్థంగా చేపడతామన్నారు. ధాన్యం సేకరణ కొరకు 2,500 టార్పాలిన్ పట్టలు కొనుగోలు చేశామని, వాటిని రైతు సేవా కేంద్రాలకు ఇచ్చామన్నారు. ధాన్యం తడవకుండా వదలపరచడానికి గోదాములు సిద్ధం చేశామన్నారు. ధాన్య సేకరణ సజావుగా సాగడానికి సూక్ష్మ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని వివరించారు. ఏ ఒక్క రైతు ధైర్యం కోల్పోరాదని, అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# కటకం వినయ్‌ను కలిసిన ఆర్యవైశ్యులు

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, డిసెంబర్ 2)

బేస్తవారిపేటకు చెందిన యు.ఎస్.ఏ స్పెక్ట్రమ్ కంపెనీ డైరెక్టర్ కటకం వినయ్ మంగళవారం బేస్తవారిపేట నుండి ప్రొద్దుటూరు కు వెళుతూ ఉండగా మార్గమధ్యంలో బద్వేల్ పట్టణంలోని తులసి వెంకట శివ నారాయణ వారి స్వగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వారిని అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, తుమ్మలపెంట సురేష్ బాబు, జక్కా సుబ్రహ్మణ్యం, వల్లంకొండు వెంకటరమణ, జొన్నలగడ్డ సుధాకర్ (వస్త్రం) తో పాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పత్తి నాగేంద్ర ప్రసాద్, తుమ్మలపెంట సురేష్ బాబు, తులసి వెంకట శివ నారాయణ, జొన్నలగడ్డ సుధాకర్ మాట్లాడుతూ బేస్తవారిపేటకు చెందిన యుఎస్ఏ స్పెక్ట్రమ్ కంపెనీ డైరెక్టర్ కటకం వినయ్ ఆంధ్రప్రదేశ్‌లో అనేక మంది విద్యార్థులకు సాఫ్ట్వేర్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. అలాగే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణం చేపట్టి నిరంతరాయంగా స్వామివారి సేవలో వుంటు ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగిందన్నారు. అనేక మందికి ఉద్యోగాలు ఇప్పించి ఎంతో మంది ఉన్నత స్థాయికి చేరుకునేందుకు వారు అనేక రకాల సేవలు అందించారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బీటెక్‌లు చదివి ఉద్యోగ అవకాశాలు లేక అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నటువంటి సమయంలో కటకం వినయ్ వారి వంతు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా సేవారంగంలో కూడా వారు ముందుకు రావడం సంతోషకరమన్నారు. రాబోవు రోజుల్లో కూడా వారి సేవలు ప్రజలకు, ఉద్యోగస్తులకు కూడా ఇలాగే ఉండాలని వారి సేవలను వారు ఆకాంక్షించారు.



# ఘనంగా మండల స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు











(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 2)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి క్రికెట్ పోటీలు మండల స్థాయిలో విద్యాశాఖ అధికారులుచే ఘనంగా నిర్వహించారు. జెంట్స్ కి క్రికెట్, లేడీస్ కి త్రో బాల్ గేమ్స్ నిర్వహించారు. ఈ పోటీలను మొదటగా మండల విద్యాశాఖ అధికారులు డి.సుజాత, అచ్యుత సుబ్బారావు, హై స్కూల్ హెడ్మాస్టర్ ఎం సుధాకర్, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మండల స్థాయిలో ఉపాధ్యాయులు రెండు టీములు గా ఏర్పడి క్రికెట్ ఆడడం జరిగింది. కసెట్టి జగన్ ఒక జట్టు కెప్టెన్‌గా, బొప్పరాజు శ్రీనివాసరావు ఇంకొక జట్టు కెప్టెన్గా వ్యవహరించారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసినటువంటి బొప్పరాజు టీం 12 ఓవర్లలో 84 పరుగులు చేశారు. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన జగన్ టీం 11 ఓవర్లలో 85 పరుగులు చేసి విన్నర్‌గా నిలిచారు. మండల్ లెవెల్ విన్నర్స్ గా నిలిచిన టీం డివిజన్ స్థాయిలో 13వ తేదీ మార్కాపురంలో ఆడవలసి ఉంటుంది. విన్నర్స్ గా గెలిచిన జగన్ టీం ని అధికారులు అభినందించారు.

కసెట్టి జగన్‌బాబు కెప్టెన్, వంకాయల కాశయ్య, బి ఎర్రయ్య, టి లక్ష్మీనారాయణ, డి వెంకటేశ్వర్లు, షేక్ అన్వర్ భాష, యు రామకృష్ణ, బీవీ రంగయ్య, షేక్ అన్వర్ భాష, ఎం శ్రీనివాస్, బి రమణరెడ్డి, బి నాగేంద్ర లు గెలిచిన టీం గా నిలిచారు. అదే విధంగా త్రో బాల్ టీం విన్నర్స్‌గా సురె జ్యోతి కెప్టెన్, పి రాయలమ్మ, పి కృష్ణకుమారి, డి నీరజ, షేక్ హసీనా, కె పల్లవి, వనిత జ్యోతిలు నిలిచారు.

# వయోవృద్ధుల సంరక్షణకు ఉద్దేశించిన చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 2)

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన పథకాలైన వయోవృద్ధుల రక్షణ, సంరక్షణ అనేది ముఖ్యమైనదని ఈ పథకాన్ని ఆసరా చేసుకొని వయోవృద్ధుల యొక్క సంరక్షణకు ఉద్దేశించిన చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని, చట్టప్రకారం వారికి ఉన్న హక్కుల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. మంగళవారం ఒంగోలు పట్టణంలోని సమతా మహిళా వృద్ధాశ్రమను సందర్శించిన న్యాయమూర్తి అక్కడ వయోవృద్ధుల యొక్క యోగక్షేమాలను భోజన మరియు వసతి సదుపాయాల గురించి ఆరా తీశారు. వృద్ధులకు ఏమైనా న్యాయపరమైన సహాయం కావాలన్నా చట్టపరంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తక్షణం తమ న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకుని రావాలని తద్వారా చట్టపరమైన పరిష్కారం పొందవచ్చని అన్నారు. తదనంతరం న్యాయమూర్తి రామ్ నగర్ లో గల బాలసదన్, శిశు గృహ సందర్శించి అక్కడ బాల బాలికల వసతి గృహాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ సువర్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాలుష్యాన్ని తగ్గించడం మనందరి బాధ్యత



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 2)

జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కనిగిరి పులి వెంకటరెడ్డి పార్కు నందు కాలుష్య నివారణ పర్యావరణ సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గాలి, నీరు, నేల ఇవి శుభ్రంగా ఉన్నప్పుడే జీవితం సురక్షితం ఉంటుందని తెలిపారు.భోపాల్ వాయు విషాదం నీడలో ఏర్పడ్డ ఈ దినోత్సవం ద్వారా ప్రజలు, విద్యార్థులు,పరిశ్రమలు కాలుష్యాన్ని తగ్గించే చర్యలపై చైతన్యం కలిగి ఉండాలని కోరారు. గాలి కాలుష్యాన్ని తగ్గించేందుకు వాహనాల నియంత్రిత వినియోగం,చెట్ల నాటటం,వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం, పరిశ్రమల నుంచి వెలువడే విష వాయువులను నియంత్రించడం వంటి చర్యలు అత్యవసరమని తెలియజేశారు. గాలి, నీరు, నేల, శబ్ద, రసాయన కాలుష్యం పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు మాట్లాడుతూ అందరికీ పరిశుభ్రమైన, మరింత స్థిరమైన భవిష్యత్తును నిర్మించడానికి బాధ్యతాయుతమైన వినియోగం, వ్యర్థాలను తగ్గించడం, ఇంధన పరిరక్షణ, పర్యావరణ అనుకూల అలవాట్ల అవసరమని అన్నారు. పచ్చని భవిష్యత్తు కోసం స్థిరమైన జీవనం అనే అంశం పై ప్రజల భాగస్వామ్యంతో కాలుష్య నివారణకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు-పిల్లల భద్రత కోసం శక్తి యాప్ పై అవగాహన




(షణ్ముఖ వెలుగు, బద్వేల్, డిసెంబర్ 2)
కడప జిల్లా లక్ష్మీపాలెం గ్రామంలో ఎస్సీబీవీఆర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు మహిళలు మరియు పిల్లల భద్రత కోసం రూపొందించిన "శక్తి యాప్"పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా రక్షణ, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయం అందించడం ఈ యాప్ ప్రధాన లక్ష్యమని కాలేజీ అసోసియేట్ డీన్ ఎంఎల్ఎన్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు గ్రామంలోని మహిళలు, యువతులకు శక్తి యాప్ డౌన్‌లోడ్ విధానం, రిజిస్ట్రేషన్, అత్యవసర ఎస్ఓఎస్ బటన్ ద్వారా పోలీసులకు తక్షణ సమాచారం చేరే విధానం గురించి వివరించారు. అదనంగా, యాప్ ద్వారా లొకేషన్ షేరింగ్, హెల్ప్‌లైన్ నెంబర్లు, మహిళా హక్కులపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎ రమ్య మాట్లాడుతూ "ప్రతి మహిళా, ప్రతి యువతి ఈ యాప్‌ను తప్పనిసరిగా ఉపయోగిస్తే అత్యవసర సందర్భాల్లో రక్షణ మరింత వేగంగా అందుతుంది" అని సూచించారు.గ్రామ సర్పంచ్ మరియు స్థానిక నాయకులు విద్యార్థుల అవగాహన కార్యక్రమాన్ని అభినందిస్తూ, మరింత మంది మహిళలు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని తమ భద్రతను పెంపొందించుకోవాలని కోరారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం





(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, డిశంబర్ 2)
మండలంలోని బచ్చులకూరపాడు గ్రామంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కృషితో మార్కాపురంని జిల్లాగా ప్రకటించిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మంగళవారం రాత్రి టిడిపి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి జిల్లా రావడంతో జరిగే మేలును వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు మురబోయిన బాబురావు, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్ (బూన్), మండల నాయకులు మువ్వ కాటంరాజు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ కోనంకి సాల్మన్, బూత్ కన్వీనర్ వెన్న లక్ష్మిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెన్న తిరుపతిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు గోగుల వెంకట నారాయణ, సిహెచ్ కొండలు, బెల్లంకొండ రంగసాయి, ఏటూరి శ్రీను, జనసేన నాయకులు ఆకుమల్ల గాలయ్య, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతరానికి ఆదర్శంగా సీఎం చంద్రబాబు ప్రస్థానం

### ఆయన స్ఫూర్తి, జన్మభూమి పిలుపుతోనే రాజకీయాల్లోకి
### శివశక్తి ద్వారా మరింతమందికి సేవాకార్యక్రమాలు
### దివ్యాంగులలకు ట్రై సైకిళ్ల పంపిణీలో చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 2)
సంకల్పం, సత్యం, పరిశ్రమే సాధనాలుగా నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి ముఖ్యమం త్రి చంద్రబాబు అని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు కొనియాడారు. ఆయన స్ఫూర్తి, జన్మభూమి పిలుపుమేరకే తానూ రాజకీయాల్లోకి వచ్చానని నాటి నుంచి అదే జీవితం అయిపోయిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాల 'బంగారు పాలన' పూర్తి చేసుకున్న సందర్భంగా వినుకొండ పట్టణంలో ప్రభుత్వ చీఫ్ విప్ గారి కార్యాలయంలో శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు 40 ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఆ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ట్రై సైకిల్స్ అందుకుంటున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వాటి ద్వారా వారి పనులు వారు చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. అయితే రాష్ట్రంలో దివ్యాంగులు 3% ఉంటే వినుకొండలో 5 నుంచి 6% ఉన్నారు. అందుకు కారణాలు, పరిష్కారాలపై ప్రభుత్వం కూడా దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.





**సుపరిపాలన, పోరాటాలే చంద్రబాబు విజయసోపానాలు**
ఈ సందర్భంగానే సుపరిపాలన, పోరాటాలే సోపానాలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు దేశ రాజ కీయాల్లోనే చెరగని ముద్రవేశారన్నారు చీఫ్‌విప్ జీవీ. సమాజమే దేవాలయం అన్న ఎన్టీఆర్ స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకుని వెళ్లిన మహొన్నతవ్యక్తిగా ఆయనను అభివర్ణించారు. ముఖ్యమంత్రిగా, ప్రతిపక్షనేతగా కూడా చెరో 15 ఏళ్లు పూర్తి చేసుకున్న చంద్రబాబు అధికారం లో ఉంటే అభివృద్ధి, సంక్షేమం విపక్షంలో ఉంటే ప్రజాసమస్యలపై పోరాటాలతో తనదైన చెరగని ముద్రవేశారన్నారు.

**శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఉపకారవేతనాలు**
దివ్యాంగులకు సైకిళ్ల పంపిణీకి ముందుకు వచ్చిన శివశక్తి ఫౌండేషన్ చైర్‌పర్సన్, తన సతీమణి లీలావతినీ ఈ సందర్భంగా అభినందించారు చీఫ్‌విప్ జీవీ ఫౌండేషన్ ద్వారా 28 ఏళ్లుగా నిరం తరాయంగా సేవలు చేయడం గొప్ప విషయం అని, ఇదే స్ఫూర్తితో నియోజకవర్గంలో మెడిసిన్, ఇంజినీరింగ్, ఏదేనీ డిగ్రీ, పీజీ చదివే దివ్యాంగులు అలానే మైనార్టీ విద్యార్థినిలకు కూడా ప్రత్యేక స్కాలర్‌షిప్ అందిస్తామన్నారు. అందుకోసం వారం రోజుల్లో శివశక్తి మేనేజర్‌ను కలసి అప్లికేషన్ లు ఇవ్వాలని సూచించారు.

**15ఏళ్ల పదవిలే మచ్చ లేని చంద్రుడు**
ఈ సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ 15ఏళ్ల పాటు మచ్చలేకుండా ముఖ్యమంత్రిగా సేవలు అందించిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు అండగా ఉంటోన్న జీవీ లాంటి వ్యక్తి వినుకొండకు జీవితకాలం ఎమ్మెల్యేగా ఉండాలని ఆకాంక్షించారు. స్థానికంగా వారంతా కోరుతున్న గ్రంథాల యం ఏర్పాటుకు తనవంతు ప్రయత్నం చేసి రూ. కోటికి పైగా నిధులు సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకులు నాగ శీను రాయల్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లు - ఉపసంహరించే వరకు ఉద్యమం చేపట్టాలి

### ఫాసిస్ట్ తరహా పాలకుల విధానాలకు మరో ఐక్య పోరాటం అవసరం
### డి రమాదేవి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి రమాదేవి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 2)




ఉద్యోగ, కార్మిక, కర్షకుల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు రూపొందించిన లేబర్ కోడ్లు ఉపసంహరించే వరకు ఉద్యమం చేపట్టాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి రమాదేవి పిలుపునిచ్చారు. మంగళవారం సుందరయ్య భవన్‌లో జరిగిన ఆపార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. దశాబ్దాల కాలం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు స్థానే మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు అమలు పేరున 40 కోట్ల మంది కార్మికుల నుదుటిపై మరణ శాసనం లిఖించారని ధ్వజమెత్తారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నోటిఫై చేసిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను పూర్తిగా హరించేలా రూపొందించడంవల్ల కార్మికవర్గం కార్పొరేట్లకు బానిసలుగా మార్చే చర్యగా ధ్వజమెత్తారు.

ట్రేడ్ యూనియన్లకు సమాచారం ఇవ్వకుండానే, సంప్రదింపులు జరపకుండానే కోడ్లను అమలు చేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని రమాదేవి మండి పడ్డారు. ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ అమలు వల్ల 300 మంది వరకు ఉద్యోగులు ఉన్న సంస్థలు కార్మికులను ప్రభుత్వ అనుమతి లేకుండానే తొలగించే స్వేచ్ఛ పొందుతాయని, ఈ కారణంగా కంపెనీల్లో పని చేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కొరవడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చర్యలు కారణంగా వేలాదిమంది ఉద్యోగులు ప్రమాదంలో పడతారని పేర్కొన్నారు. దీంతో పాటు సమ్మె హక్కులను అడ్డుకునే విధంగా 14 రోజుల నోటీసు వ్యవధిని 60 రోజులకు పెంచడం, యూనియన్ గుర్తింపు కోసం 51% సభ్యత్వం షరతు విధించడం కార్మిక ఉద్యమాలను బలహీనపరచే యత్నమని ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా వేతన కోడ్ అమలుతో బేసిక్ వేతనం పెరుగుతుందని నమ్మించే యత్నం చేస్తున్నప్పటికి పిఎఫ్, గ్రాట్యుటీ వంటి కోతలు విధించడంతో కార్మికులకు చేతికి అందే వేతనం గణనీయంగా తగ్గిపోతుందన్నారు.ఇదిలావుండగా రోజుకు 12 గంటల పని దినానికి మార్గం సుగమం చేయడం వంటి చర్యల వల్ల కార్మికుల శ్రమను కార్పొరేట్లకు దోచిపెట్టడంతో పాటు కార్మికుల ఆరోగ్యం, వ్యక్తిగత జీవితం ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇదిలా ఉండగా గిగ్, కాంట్రాక్ట్ కార్మికులను గుర్తించినప్పటికీ వారికి లభించాల్సిన హక్కులు, సౌకర్యాలు ఏవన్నది చట్టంలో స్పష్టంగా చెప్పకపోవడం కార్మిక భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టిందని రమాదేవి ఆరోపించారు.పెట్టుబడిదారులకు వసతులు కల్పించడమే కొత్త కోడ్ల ముఖ్య ఉద్దేశమని, పరిశ్రమలకు 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' పేరుతో తెరచిన తలుపులు కార్మికులకు 'ఈజ్ ఆఫ్ లూజింగ్ జాబ్' గా మారబోతున్నాయని విమర్శలు చేశారు. కార్మికులు శతాబ్దాలపాటు పోరాడి సాధించిన చట్టాలను ఒక్కసారిగా రద్దు చేయడం కేంద్ర ప్రభుత్వ అహంకార పాలనకు ఉదాహరణగా పేర్కొన్నారు. కొత్త లేబర్ కోడ్లు కార్మికులను బానిసలుగా మార్చే ప్రమాదం ఉందని, వామపక్ష పార్టీలు కార్మిక సంఘాలను చైతన్య పరచి ఐక్యఉద్యమంచేపట్టడం ద్వారా ఈ నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకునేలా ఒత్తిడి చేయాలన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రెడ్ కార్పెట్ పరిచే లక్ష్యంగా నిర్దేశించిన లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు తిరుగుబాటు చేయాలి. దీనికి విశాల ఐక్యత సమకూర్చుకోవాలని. ఆ దిశగా కార్మికులను కార్మిక వర్గాన్ని సంఘటితం చేయవలసిన అవసరం వామపక్ష పార్టీలపై ఉందని, ఆ దిశగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పూనాటి ఆంజనేయులు అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు, కార్యదర్శివర్గ సభ్యులు జీవి కొండారెడ్డి, ఎస్‌డి హనీఫ్, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, ఎం రమేష్, డి సోమయ్య పాల్గొన్నారు.

# 3న శ్రీగిరిలో కోయిల్ ఆళ్వార్ తిరు మంజనం భక్తులకు దర్శనాలు రద్దు

### 4వ తేదీ ఉదయం 7 గంటల నుండి దర్శనాలు పునః ప్రారంభం
### శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 2)
ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం కోయిల్ ఆళ్వార్ తిరు మంజనం (ఆలయ శుద్ధి) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృష్ట్యా భక్తులకు శ్రీవారి దర్శనాన్ని రద్దు చేస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడించారు. ఆలయ శుద్ధి అనంతరం గురువారం ఉదయం 7 గంటల నుంచి భక్తులను యధావిధిగా శ్రీవారి దర్శనానికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. భక్తులు శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులతో సహకరించాలని కోరారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com